# సాలార్‌జంగ్ మ్యూజియంలో ప్రత్యేక ఫోటో ప్రదర్శన

**చార్మినార్,అక్టోబరు 18 ప్రభాతవార్త :**
సాలార్‌జంగ్ మ్యూజియంలో ఈ నెల19వ తేదీన ది ఆర్ట్ సాంక్చూరి ఆధ్వర్యంలో డైవర్స్ వాయిసెస్ ఆర్ట్ బియాండ్ బౌండరీస్ అన్న అంశంపై ప్రత్యేక ప్రదర్శనను ఏర్పాటు చేస్తున్నామని నిర్వాహకురాలు బెంగుళూరుకు చెందిన శాలినీ గుప్తా వెల్లడించారు.భారత దేశంలోని పలు ప్రాంతాలకు చెందిన 18 సంవత్సరాలు నిండిన విద్యార్థులు వేసిన డ్రాయింగ్,పెయింటింగ్,డిజిటిల్ ఆర్ట్‌కు సంబంధించిన వంద చిత్రాలను ఎగ్జిబిషన్‌లో ఏర్పాటు చేశామని ఆమె తెలియజేశారు.తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ శనివారం సాలార్‌జంగ్ మ్యూజియంలో ఈ ప్రత్యేక ఫోటో ప్రదర్శనను ప్రారంభిస్తారని ఆమె తెలియజేశారు.ఈ నెల 27వ తేదీ వరకు ఈ ప్రత్యేక ఫోటో ప్రదర్శన కొనసాగుతుందని ఆమె తెలిపారు.


అరుదైన చిత్రాలు



# హైదరాబాద్ వార్త

# వామ్మో..చికెన్ తింటున్నారా

**- వైన్ షాపు,కల్లు దుఖాణాల ముందు తస్మాత్ జాగ్రత్త..!**
**-బేగంపేటలో కుళ్ళిపోయిన 700కేజీల చికెన్ అమ్ముతున్న గోడౌన్‌పై టాస్క్‌ఫోర్స్, జిహెచ్ఎంపి దాడులు**
**-శరత్‌సిటీ మాల్ 'చట్నీస్'లో కుళ్లిన కూరగాయలు లభ్యం**
**-రెస్టారెంట్, హోటళ్లపై కొరడా ఝుళిపించిన ఫుడ్ సేఫ్టీ అధికారులు**



**హైదరాబాద్, అక్టోబరు 18, ప్రభాతవార్త**
వైన్ షాపుకు వెళ్లామంటే..చుక్కేయాలంటే ముక్క ఉండాల్సిందే. లేదంటే..మందు గరం గరం ఉండి తాగలేకపోతారు. అందుకోసమని..వైన్ షాపు ముందు పెట్టే చికెన్, చేపలు, గుడ్లు ఇలా ఏదొక నాన్ వెజ్‌ను తెచ్చుకుని కానించేస్తారు. తక్కువ ధరకు దొరుకుతుందని..వైన్ షాపు ముందు పెట్టే చికెన్‌ను తిన్నారంటే అంతే సంగతులు..ఎందుకంటే ఆది కుళ్లిన చికెన్. అది తింటే కడుపులోపల డైజేషన్ కాక..వాంతులు, విరేచనాలు, మల విసర్జన లాంటివి అవు తుంటాయి. చికెన్ ఇంకొంచెం ఎక్కువగా పాడైతే మనిషి సీరియస్ కూడా అవుతాడు. అంతేకాకుండా..ఆ చికెన్ తినడం వల్ల తీవ్రమైన వ్యాధులు వచ్చే అవకాశం ఉంది.

నగరంలో కుళ్లిపోయిన చికెన్ అమ్ముతున్న గోడౌన్‌పై టాస్క్‌ఫోర్స్ పోలీసులు, జిహెచ్ఎంసి అధికారులు దాడులు నిర్వహించారు. కుళ్లిపోయిన 700కేజీల చికెన్, గోడౌన్‌ను అధికారులు సీజ్ చేశారు. అంతేకాకుండా గోడౌన్‌కు సంబంధించి అధికారుల నుంచి ఎలాంటి అనుమతులు లేవు. బేగంపేట్, ప్రకాష్‌నగర్ చికెన్ గోడౌన్‌లో టాస్క్‌ఫోర్స్, జిహెచ్ఎంసి అధికారులు దాడులు చేసి, తనిఖీలు నిర్వహించారు. చికెన్ గోడౌన్‌లో కుళ్లిపోయిన చికెన్‌తో చిందరవందరంగా ఉండడంతో అధికారులు అవాక్కయ్యారు.హోల్‌సేల్ చికెన్ షాప్ అని రెగ్యులర్ కస్టమర్లకు తక్కువ ధరకు అమ్ముతున్నట్లు విచారణలో వెల్లడయ్యింది. చౌకగా చికెన్ రూ.50కేజీ అనడంతో సిటీ ప్రాంతంలో ఉన్న అన్ని వైన్స్ షాపుల దగ్గర ఉన్న హోటళ్లలో ఇక్కడ నుంచి చికెన్ తీసుకువెళ్లి గమగమలాడే చికెన్ తయారు చేసి కస్టమర్లకు అమ్ముతున్నారు. ఈ కుళ్లిపోయిన చికెన్ తినడం వల్ల జనాలు అనారోగ్యానికి గురవుతున్నారు. ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న ఇలాంటి కుళ్ళిపోయిన చికెన్ అమ్ముతున్న యజమానులపై, షాపులపై కఠిన చర్యలు తీసుకోవా లని ప్రజలు కోరుతున్నారు.

కాగా,కొండాపూర్‌లోని శరత్‌సిటీ మాల్‌లో ఉన్న ప్రముఖ రెస్టారెంట్ చట్నీస్‌లో ఈ నెల 16న ఫుడ్ సేఫ్టీ అధికారులు తనిఖీలు చేపట్టారు. అథాకారుల తనిఖీల్లో ముడిసరుకు నిల్వ చేసిన ప్రదేశంలో, సరుకుల్లో బొద్దింకలు దర్శనమిచ్చాయి. అంతేకాకుండా ముడి సరుకులతో పాటు శానిటరీ ద్రవాలు ఒకే చోట నిల్వ చేయబడ్డాయని, వాష్ ఏరియా మొత్తం దుర్వాసనతో చాలా దుర్గంధంగా ఉందని అధికారులు తెలిపారు. నిల్వ ఉంచిన ఉల్లిపాయలు, క్యాబేజీతో పాటు పలు కూరగాయలు కూడా చెడిపోయి మానవ వినియోగానికి పనికిరాని విధంగా ఉన్నాయని, ఈ రెస్టారెంట్‌కు నోటీసులు జారీ చేసినట్లు అధికారులు తెలిపారు.

**కుళ్ళిన కూరగాయల..పాడైపోయిన పండ్లు..**
ప్రస్తుతం ఉన్న బిజీకాలంలో మనిషి ఆహారం ప్రత్యేక దృష్టి పెట్టలేకపోతున్నాడు.పార్టీలు, ఉద్యోగజీవితం, టైంపాస్ చేయడం వంటి ఆనేక కారణాల వల్ల బయటి ఆహారం తినడానికి చాలా మంది ఇష్టపడుతున్నారు. ముఖ్యంగా బిర్యానీలు, చికెన్ ,మటన్, ఫాస్ట్ ఫుడ్, ఐస్‌క్రీంల కోసం పాకులాడుతున్నారు. కానీ బయటహోటళ్లు, రెస్టారెంట్లలో తినే ఆహారం ఏది కల్తీనో..ఏదీ శుభ్రమైనదో ?తెలియడం లేదు. ప్రస్తుతం ఎక్కడ కూడా తినే ఫుడ్, అవి వండే వంటశాలలు శుభ్రంగా లేవని తెలుస్తుంది. ఎందుకంటే అహార భద్రతా అధికారులు తనిఖీల్లో ఈవిషయాలు భయటకు వస్తున్నాయి. ఎక్కడా పరిశుభ్రత లేని పాత్రలు, కల్తీ వంట సామాగ్రి, కుళ్ళిపోయిన కూరగాయలు, పాడైపోయిన పండ్లు, వాడేసిన వంటనూనెలు మళ్ళీ వండటం వంటివి కనిపిస్తున్నాయి. తాజాగా సికింద్రాబాద్‌లోని అల్వాల్, లోతుకుంట, జొన్నబండ, తుర్కపల్లి ప్రాంతాల్లో ఉన్న పండ్ల దుకాణాలు, అక్రమ ధనియాల పొడి తయారు చేస్తున్న కేంద్రాల్లో తనిఖీలు నిర్వహించారు. లోతుకుంట పండ్ల దుకాణంలో పాడైపోయిన పండ్లనుంచి పండ్ల రసాన్ని తయారు చేస్తున్నట్లు అధికారులు గుర్తించారు. వెంటనే వాటిని ధ్వంసం చేసి దుకాణ యజమానిపై కేసు నమోదు చేశారు. అలాగే తుర్కపల్లిలో లేబులింగ్ లేకుండా తయారు చేస్తున్న ధనియాలపొడి స్వాధీనం చేసుకున్నారు. దుకాణాలను సీజ్ చేయడంతోపాటు వారి పై కేసులు నమోదు చేశారు.

**ప్రముఖ హోటళ్ల వంటగదుల్లోనూ దుర్వాసన ..**
ప్రముఖ హోటళ్లలో సైతం కల్తీ ఆహారం అడ్డూఅదుపు లేకుండా పోతుంది. ఆహార భద్రతా అధికారులు గతరెండు రోజులుగా నిర్వహించిన తనిఖీల్లో సోమాజీగూడలోని క్రుతుంగ రెస్టారెంట్, రెస్ట్ఒబార్ , కెఎఫ్‌సిలలో అనేక సమస్యలు బయటపడ్డాయి. వంటగదుల్లో దుర్గంధం వెలువడటం, కల్తీ ఆహార పధార్థాలు, వడ్డించే గిన్నెశుభ్రం చేయని హోటళ్లు ,రెస్టారెంట్లు గుర్తించామని అధికారులు పేర్కొ న్నారు. ఎఫ్ఎస్ఎస్ఏఐ లైసెన్స్ లేని సంస్థల పేరుతో తయారై ఆహార పదార్థాలు వండుతున్నారని చెప్పారు. రిఫ్రిజిరేటర్లలో ప్యాకింగ్ లేకుండా మాంసాహారాన్ని నిల్వచేయడం, నాసిరకం మసాలాలు వాడుతున్నారని వాటన్నింటిని ధ్వంసం చేసి కేసులు నమోదు చేసినట్లు తెలిపారు.

## పోలీసు శాఖలో నిఘా విభాగం ఎంతో కీలకం : సిపి సివి ఆనంద్

**-స్పెషల్ బ్రాంచ్ అధికారులతో ప్రత్యేక సమావేశం..**



**పంజగుట్ట, అక్టోబరు 18 (ప్రభాతవార్త):**
హైదరాబాద్ కమీషనరేట్ పరిధిలో ఏడు జోన్‌ల స్పెషల్ బ్రాంచ్ అధికారులు, సిబ్బందితో నగర పోలీసు కమీషనర్ సివి ఆనంద్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ పోలీసు శాఖలో నిఘా విభాగం ఎంతో కీలకమైందన్నారు. స్పెషల్ బ్రాంచ్ సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, క్షేత్రస్థాయిలో సమాచార సేకరణకై దృష్టిసారించాలని కోరారు. క్షేత్రస్థాయిలో సమాచాం సేకరించి ఇవ్వడంవల్లనే ఇన్‌స్పెక్టర్ స్థాయి అధికారులు ఎప్పటికపుడు చర్యలు తీసుకునేందుకు అవకాశం ఉంటుందన్నారు. హైదరాబాద్ సిటీ పోలీసుకు స్పెషల్ బ్రాంచ్ ఒక మూలస్థభం లాంటిదన్నారు.స్పెషల్ బ్రాంచ్‌లో విధులు అంటే కొందు పనిష్మెంట్‌గా భావిస్తారని, ఆవిధంగా ఏమాత్రం అనుకోవద్దన్నారు, ఇక్కడ పనిచేసినంతకాలం అంకితభావంతో పనిచేయాలని, మీ సర్వీస్‌లో ఇందులో పనిచేసిన అనుభవం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు.స్థానిక ప్రజలు, పెద్దలు, నాయకులతో నిరంతరం సత్సంభంధాలు కలిగి ఉండేలా చూసుకోవాలన్నారు. అలా ఉంటేనే నిరంతరం సమాచారం పొందగలుగుతామని తెలిపారు. ఎక్కడ ఏ చిన్నసమాచారం వచ్చినా నిర్లక్ష్యం చేయకుండా తక్షణం ఉన్నతాధికారులకు చేరవేయాలని సూచించారు. అంతేకాకుండా తమకు వచ్చే సమాచారం ఎక్కడనుంచి వస్తుందనేది భహిరంగ పరచకూడదని వివరించారు. బయటనుంచి కొత్తగా వచ్చే వారిపై నిరంతర నిఘా అవసరమన్నారు. పూర్తిస్థాయి సమాచారం వచ్చేలా సోర్స్ పెట్టుకోవాలన్నారు. మరీ ముఖ్యంగా సరిహద్దు దేశాలనుండి వివిధ పనులపై వచ్చే వారి కదలికలపై నిఘా ఉంచాలన్నారు. స్పెషల్ బ్రాంచ్ అనేది ఒక ప్రత్యేక వ్యవస్థగా పనిచేయాలన్నారు. ఇతర విభాగాలనుంచి బదిలీపై వచ్చే అధికారులకు, సిబ్బందికి ప్రత్యేక శిక్షణ అవసరమని తెలిపారు. పాస్‌పోర్ట్ వెరిఫికేషన్‌లో నిజాయితీగా ఉంటే మనమీద గౌరవం పెరుగుతుందన్నారు.ఈ సమావేశంలో డిసిపి ఎస్.చైతన్యకుమార్,సిబ్బంది పాల్గొన్నారు.

## నగర అభివృద్ధికి అన్నిశాఖలు సమన్వయంతో పనిచేయాలి

**-పారిశుధ్య నిర్వాహణపై ప్రత్యేక దృష్టి పెట్టాలి**
**-జిహెచ్ఎంసి కమిషనర్ ఇలంబర్తి**


వివిధ విభాగాల హెచ్ఓడిలతో సమావేశమైన కమిషనర్ ఇలంబర్తి

**హైదరాబాద్, అక్టోబరు 18,ప్రభాతవార్త:**
నగర అభివృద్ధికి అన్నివిభాగాల అధికారులు సనమన్వయంతో పనిచేసి నగర ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని జిహెచ్ఎంసి కమిషనర్ ఇలంబర్తి.కె అధికారులకు సూచించారు. ఈమేరకు శుక్రవారం జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో అన్నివిభాగాల హెచ్‌వోడీలతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయా విభాగాలు నిర్వహిస్తున్న పనులు, కార్యక్రమాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగర ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేలా ఆయా విభాగాలు సమర్థవంతంగా పనిచేయాలని కోరారు. పారిశుధ్య నిర్వాహణపై ప్రత్యేక దృష్టిపెట్టాలని, నగర వ్యాప్తంగా చెత్తసేకరణ సమర్థవంతంగా నిర్వహించాలని సంబంధిత అధికారులకు సూచించారు. అలాగే ఆయావిభాగాల హెచ్‌వోడీలు తమ అనుబంధశాఖలతో రెగ్యూలర్‌గా సమీక్షలు నిర్వహించాలని సూచించారు. ఈసమావేశంలో అడిషనల్ కమిషనర్లు శివకుమార్‌నాయుడు, స్నేహ శబరీష్, నళిని పద్మావతి, గీతా రాధిక, పంకజ, రఘు ప్రసాద్, వేణుగోపాల్‌రెడ్డి, సామ్రాట్ అశోక్, యాదగిరి రావు, అలివేలు మంగతాయారు, దేవానంద్, సిసిపి శ్రీనివాస్, ఛీఫ్ ఎంటమాలజీ రాంబాబు, ఛీఫ్ ఎగ్జామినర్ వెంకటేశ్వర్‌రెడ్డి, ఛీఫ్ వెటర్నరీ అధికారి అబ్దుల్ వకీల్, ఛీఫ్ ఫైనాన్షియల్ అడ్వైజర్ లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# 8కేంద్రాలు..5613 మంది అభ్యర్థులు

**-గ్రూప్1 మెయిన్స్ పరీక్షలను పగడ్బందీగా నిర్వహించాలి**
**-సెంటర్ల వద్ద ఎలాంటి లోటుపాట్లకు అకకాశం ఇవ్వొద్దు**
**-అధికారులకు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఆదేశం**


సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అదనపు కలెక్టర్ వెంకటాచారి తదితరులు

**హైదరాబాద్, అక్టోబరు 18,ప్రభాతవార్త:**
గ్రూప్1 మెయిన్స్ పరీక్షలను అత్యంత ప్రశాంత వాతావరణంలో పగడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అధికారులను ఆదేశించారు. ఈమేరకు శుక్రవారం కలెక్టరేట్ సమావేశమందిరంలో గ్రూప్1 మెయిన్స్ పరీక్ష నిర్వాహణ ఏర్పాట్లపై అధికారులతో నిర్వహించిన కోఆర్డినేషన్ మీటింగ్‌కు హాజరై అధికారులకు దిశానిర్దేశ్యం చేశారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాపరిధిలోఅక్టోబరు 21నుంచి 27వరకు పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లాపరిధిలోని 8పరీక్షా కేంద్రాల్లో ఎక్కడా కూడా ఎలాంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. స్ట్రాంగ్‌రూమ్ నుంచి అన్ని కేంద్రాలకు పోలీసు బందోబస్తు , పర్యవేక్షణ మధ్య రూట్స్‌వారీగా ప్రశ్నాపత్రాలు చేరుకోవాలన్నారు. అలాగే అభ్యర్థులకు కేంద్రాలకు వెళ్లేటప్పుడు వారికి ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని పోలీసులకు సూచించారు.పరీక్షాకేంద్రాల్లో లైటింగ్, త్రాగునీరు, సానిటేషన్, కనీస మౌలిక సదుపాయాలు ఉండేలా చూడాలని అధికారులకు సూచించారు. మహిళా,పురుష అభ్యర్థులకోసం వేర్వేరుగా మొబైల్, బయోటాయిలెట్స్‌ను ఏర్పాటు చేయాలన్నారు. మొత్తం 8కేంద్రాల్లో 5613 మంది అభ్యర్థులకు పరీక్ష రాసేందుకు ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు.అలాగే 261మంది పిడబ్ల్యూడి అభ్యర్థులకోసం బేగంపేట్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల (ఏ) పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ప్రతిరోజు మధ్యాహ్నం 2గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు పరీక్ష జరుగుతుందని అభ్యర్థులను మధ్యాహ్నం 12.30 గంటల నుంచి పరీక్షా కేంద్రాలకు అనుమతిస్తారన్నారు. మధ్యాహ్నం 1.30కి గేట్లు మూసివేయబడుతాయని ఆతర్వాత ఎవరినీ లోపలికి అనుమతించరన్నారు. కేంద్రాల్లోకి సెల్ ఫోన్, చేతిగడియారాలు అనుమతి లేదని టిజిపిఎస్సీ వారే పరీక్షాకేంద్రాల్లో గోడగడియారాలను ఏర్పాటు చేస్తారని తెలిపారు. గ్రూప్1 అభ్యర్థులందరూ హాల్‌టికెట్, ఒరిజినల్ ఐడీతోపాటు సకాలంలో పరీక్షాకేంద్రాలకు చేరుకోవాలని తెలిపారు.ఈసమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటాచారి, డిసిపి ఎన్ భాస్కర్, ఏసిపి అశోక్‌కుమార్, ఎసిపి ఎన్‌బాస్కర్, ఆర్డీవోలు మహిపాల్‌రెడ్డి, దశరథ్ సింగ్, ఫ్లైయింగ్ స్వ్కాడ్స్, డిపార్ట్‌మెంట్ ఐడెంటిఫికేషన్ అధికారులు పాల్గొన్నారు.

# రెండు సంవత్సరాలు దాటినా కేటాయించని షాపులు

**-గ్రూపు తగాదాలతో హోల్‌సేల్,రిటైల్ వ్యాపారులు**
**-ఇబ్బందులు పడుతున్న స్థానికులు**
**-చెత్తాచెదారంతో నిండిన చేపల మార్కెట్**

**గోషామహల్, అక్టోబరు 18 ప్రభాతవార్త:**
రాష్ట్రంలోనే ప్రముఖ వ్యాపార కేంద్రంగా ప్రఖ్యాతిగాంచిన బేగంబజార్ మార్కెట్‌తోపాట, బేగంబజార్ డివిజన్‌లోని కొన్ని ప్రాంతాల్లో ప్రధాన సమస్యలకు మోక్షమే లభించడంలేదు.ప్రజా సమస్యలు పట్టించుకోవడంలేదని ప్రజలు వాపోతున్నారు.అత్యంత ప్రధాన మైన మంచినీరు,డ్రైనేజీ,రోడ్డు వంటి సమస్యలు నిత్యసమస్యలుగా యథాతథంగా కొనసాగుతున్నాయి. బేగంబజార్ చేపల మార్కెట్ ఆధునీకరణ చేసిన మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ చేతుల మీదుగా రెండు సంవత్సరాల క్రితం ప్రారంభించారు.కాని ఇప్పటి వరకు హోల్‌సేల్,రిటైల్ వ్యాపారులుగా చేపలను అమ్మే వారికి దుకాణాలను కేటాయించకపోవడంతో చేపల వ్యాపారులు రహదారిని అక్రమించుకుని చేపల వ్యాపారాలను చేస్తున్నారు. నాటి పాలకుల హాయంలో ముంబాయి తరహాలో అత్యంత ఆధునిక చేపలమార్కెట్‌గా నిర్మించారు.ఆధునాతమైన చేపల మార్కెట్‌కు గ్రహణం పట్టింది.మత్స్యకారుల సౌలభ్యం కోసం చేపల మార్కెట్‌ను నిర్మించినట్లు చెబుతుంటారు.కాలక్రమేణ అదే బేగంబజార్ చేపల మార్కెట్‌గా పేరుగాంచింది.ప్రస్తుతం ఈ మార్కెట్‌లో 100మంది చేపలు,కోడి,మేక మాంసంతోపాటు కూరగాయలు అమ్మకాలు చేసి జీవనోపాధి పొందుతుండే వారు.ప్రస్తుతం అక్కడ కూగాయాలు అమ్మకాలు చేయడంలేదు.ఇక్కడికి రాష్ట్రంలోని విశాఖపట్నం,రాజమండ్రి,కాకినాడ తదితర ప్రాంతాలలోపాటు ముంబాయి,పూణే,షోలాపూర్ తదితర ప్రాంతాలకు చేపలను ఎగుమతి చేస్తుంటారు.ప్రస్తుతం ఈమార్కెట్‌లో 50 హోల్‌సేల్ దుకాణాలతోపాటు మరో 150 మంది రిటైల్‌గా చేపలను విక్రయిస్తున్నారు.స్టాళ్ల నిర్వాహకుల వద్ద నుండి మహానగర పాలకసంస్ద అధికారులు నామామాత్రం అద్దె వసూలు చేస్తున్నారు.నేలపై అపరిశుభ్రతంగా ఉంటుంది.ఈ ప్రాంతాల్లో చేపల శుభ్రం చేసిన తరువాత వదిలి వేసిన వ్యర్ధపదార్థాలతో తీవ్ర దుర్వాసన వ్యాపిస్తుందని పరిసర ప్రాంతాల వ్యాపారులు,నివాసా ప్రజలు తెలిపారు.తైబజార్ పేరుతో చిల్లర వ్యాపారుల వద్ద డబ్బులను వసూలు చేస్తున్నట్లు తెలిసింది. ఏది ఏమైనప్పటికి ఈ మార్కెట్ అపరిశుభ్రత తాండవిస్తుంది.మంచినీరు తదితర సమస్యలు అధికంగా ఉన్నాయి. చేపల మార్కెట్‌ను ముంబాయి తరహాలో అధునీకరించిన్నప్పటికి వారికిషాపులను కేటాయించకపోవడంతో రోడ్డుపై చేపలు, రొయ్యలు అమ్మకాలు చేస్తున్నారు.దీనికి తోడు విపరీతమైనవ్యర్థపదార్ధాలను రోడ్డుపై వదిలి వేస్తున్నారు.ఈ దారి గుండా వెళ్లే వాహనాదారులు కింద పడి ప్రమాదాల భారీనపడిన సంఘటన ఉన్నాయి.ప్రజా ప్రతినిధులుగా ఉన్న వారు ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తున్నారు.ఆధునీకరించిన చేపలమార్కెట్‌లోని షాపులను అప్పగించకుండా రోడ్డుపై అమ్మకాలు చేసే వ్యాపారులకు అండగా ఉండటం ఎంత వరకు సమంజసమని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.మహానగర పాలక సంస్ధ కమీషనర్ కాని,స్థానిక శాసనసభ్యులు,కార్పొరేటర్ సందర్శించి వారికి పరిష్కార మార్గం చూపడం లేదు.మరి కొందరు చేపలమార్కెట్‌ప్రహారీ గోడను అనుకుని చిన్నపాటి షాపులను వేసుకున్నారు.ఇప్పటికైనా ప్రజాప్రతినిధులుగాని, మహానగరపాలక సంస్ద అధికారులు కాని మార్కెట్‌ను సందర్శించి సమస్యలను పరిష్కరించవలసిన అవసరం ఎంతైనా ఉంది.అంతేకాకుండా మార్కెట్ చుట్టు కబ్జా చేసుకుని వ్యాపారం చేసుకుంటున్నారు.మహానగరపాలకసంస్ద అధికారులకు తెలిసినప్పటికి చూసి చూడనట్లు వ్యవహస్తున్నారు. బేగంబజార్‌లోనిమార్కెట్‌ల అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులనకేటాయించాలని ప్రజలు కోరుతున్నారు.

## ఉన్మాదుల అడ్డాగా హైదరాబాద్ : ఎంపి ఈటల ధ్వజం


కుమ్మరిగూడ ముత్యాలమ్మ దేవాలయం వద్ద భక్తులను ఉద్యేశించి ప్రసంగిస్తున్న ఎంపీ ఈటెల రాజేందర్ తదితరులు

**కంటోన్మెంట్,అక్టోబర్ 18 ప్రభాతవార్త:**
హైదరాబాద్ మహా నగరంలో ఉన్మాధుల ట్రైనింగ్‌క్ అడ్డాగా మారిందని, ఇంటలీజెన్స నిఘా విభాగం విచారణ జరిపి వాటిని అడ్డుకోవాలని మలా (జిగిరి పార్లమెంట్ సభ్యుడు ఈటెల రాజేందర్ డిమాండ్ చేశారు. శుక్రవారం సికింద్రాబాద్ కుమ్మరిగూడలోని ముత్యాలమ్మ దేవాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఈటెల మాట్లాడుతూ మతకలహాలను రెచ్చగొట్టేందుకు సికింద్రాబాద్ జంక్షన్‌కు కూతవేటు దూరంలో ఉన్న మెట్రో పొలిస్ హోటల్‌లో సమావేశాలు పెట్టుకుంటే ఇంటలీజెన్స పోలీసులు ఏమి చేస్తున్నారన్నారు. లుంబినీపార్కు,గోకుల్‌చాట్, దిల్‌షుక్‌నగర్ సాయిబాబా ఆలయ ప్రాంతాల్లో బాంబులు పేలితే ఎగిరిపడ్డ మాంసం ముద్దలు గుర్తుకు రాలేదా అని ప్రశ్నించారు. ఇలాంటి దుర్మార్గులకు ఆశ్రయం కల్పిస్తే, ప్రోత్సహిస్తే దేశానికి,ప్రపంచానికి ముప్పు వాటిల్లుతుందన్నారు. సిఎం రేవంత్ రెడ్డి వెంటనే స్పందించి ఉన్మాధులను కట్టుదిట్టం చేయాలన్నారు. రక్షపురం,ఉప్పుగూడ, మైలర్ దేవపల్లి, నాంపల్లి ఎగ్జిబిషన్, సికింద్రాబాద్ కుమ్మరిగూడ అమ్మవారి దేవాలయాలపై దాడులు జరుగుతుంటే రాష్ట్రంలో సిఎం రేవంత్ రెడ్డి పట్టించుకోవడం లేదన్నారు. హైదరాబాద్‌కు ఏ ప్రాంతం నుంచి అయినా, ఏ మతం వారు వచ్చినా హక్కున చేర్చుకొని బంధువులుగా చూసుకుంటామన్నారు. అదే విధంగా ఆమెరికా, లండన్ వంటి దేశాల్లో ఇండియన్సకు గొప్ప మర్యాద ఉంటుందన్నారు. నగర పోలీస్ కమీషనర్ సి.వి. ఆనంద్‌కు నగరంపైన సంపూర్ణ అవగాహన ఉన్నప్పటికి విగ్రహ ధ్వంశాలు ఎందుకు జరుగుతున్నాయన్నారు. ఇలాంటి ఘటనలు జరుగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మోండా డివిజన్ కార్పొరేటర్ కొంతం దీపిక, మహిళా మోర్చా అధ్యక్షురాలు శిల్పారెడ్డి, జోగిని శ్యామలతో పాటు బిజెపి నాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మంత్రముగ్దులను చేసిన శంకరాచార్య విరచిత నృత్యవిన్యాసాలు

**-ప్రముఖ గురు మంజులశ్రీనివాస్‌కు శిష్యుల నృత్యప్రణామం-ఘనసత్కారం**



షణ్మత ఆరాధనలో నృత్య విన్యాసాలు

**రవీంద్రభారతి, అక్టోబరు 18 ప్రభాతవార్త :** తెలంగాణ ప్రభుత్వం భాషా సాంస్కృతికశాఖ, అభినేత్రి ఆర్ట్స్ అకాడమీ సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి రవీంద్రభారతి ప్రధాన మందిరంలో గురుపరంపరలో భాగంగా ప్రఖ్యాత గురు మంజుల శ్రీనివాస్‌కు శిష్యుల నృత్యప్రణామం కావించారు. గత 10 సంవత్సరాలు అభినేత్రి ఆర్ట్స్ అకాడమీ ప్రణామ్ పేరిట జరుపుతుందని, భారతీయ కళలను, కళాకారులను ప్రోత్సహించాలన్న లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని అకాడమీ వ్యవస్థాపకుడు, ప్రఖ్యాత నాట్యగురువు, నృత్యకళాకారుడు ప్రమోద్‌కుమార్‌రెడ్డి తెలిపారు. తెలంగాణ ప్రభుత్వ సంగీత నృత్యకళాశాల సికిందరాబాద్‌లో గురు మంజుల శ్రీనివాస్ వద్ద భరతనాట్య శిక్షణ పొందిన శిష్యులు పూర్వ విద్యార్థుల సంఘంగా ఏర్పడి సంప్రదాయం ప్రకారం గురువుకు నృత్యనీరాజనం సమర్పిస్తున్నట్లు వివరించారు. గురుపారంపర్యాన్ని ముందుతరాలకు తెలియజెప్పడమే ప్రణామ్ ముఖ్యోదేశమన్నారు. ఈనాటి ప్రణామ్‌లో సుందరి రవిచంద్ర, లలిత వినోద్, ఎం.మాధవిశర్మ, అరుణ జ్యోతి, కావ్యారావు గీత పూజితలతోపాటు గురు ప్రమోద్‌రెడ్డి శిష్యులు అన్నమాచార్య, రామదాసు కీర్తనలు, భజనలు, వివిధ నృత్యాంశాలతో వీనులవిందు చేశారు. ప్రముఖంగా నేటి కార్యక్రమ ధ్యేయం అందరు కళాకారులు కలిసి షణ్మత శీర్షికన విఘ్నేశ్వర, కార్తికేయ స్వాములు, సూర్యదేవుడు, విష్ణుమూర్తి, శివుడు, శక్తిఅమ్మవారు ఆరుగురు దేవుళ్లను ఆరాధించే పద్ధతులను షణ్మత అని శంకరాచార్యులవారు ఇచ్చిన ముఖ్యాంశాన్ని నేత్రపర్వంగా ప్రదర్శించి ఆహుతులను ఆధ్యాత్మికలోకంలో విహరింపజేశారు. చివరిగా మంజుల శ్రీనివాస్‌కు ఘనంగా గురుసత్కారం కావించారు.

## జ్ఞాన సరస్వతి దేవాలయం నూతన చైర్మన్‌గా కోకల హరీష్



జ్ఞాన సరస్వతి దేవాలయం నూతన కమిటీ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేపిస్తున్న ఇన్స్‌పెక్టర్ మోహన్ రెడ్డి

**మల్కాజిగిరి అక్టోబరు18,ప్రభాతవార్త :** ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధిలోని జ్ఞాన సరస్వతి దేవాలయం నూతన ఆలయ కమిటీ ప్రమాణ స్వీకారం మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంత రావు ఆదేశాల మేరకు ఇన్స్‌పెక్టర్ మోహన్ రెడ్డి ఆలయ చైర్మన్‌గా కోకల హరీష్ కమిటీ సభ్యులుగా రాఘవేంద్ర చారి,గోపినాథ్,బాలస్వామి,మంగమ్మ ,శ్రీకాంత్,బుచ్చిబాబుల చేత ప్రమాణ స్వీకారం చేయించారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ వై.ప్రేమ్ కుమార్,బి బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్,జిఎన్ వి.సతీష్ కుమార్,ఉమేష్ సింగ్,బి.కే శ్రీనివాస్,బాబు,సత్యనారాయణ,సంతోష్ రాందాస్,పవి సత్యనారాయణ,సందీప్ గౌడ్,రఘు యాదవ్,కన్నెమల్ల నాగరాజు,సురేష్ సింగ్,వినోద్ యాదవ్,వైనాల ప్రవీణ్,బాలరాజు యాదవ్,పంజా శ్రీనివాస్ యాదవ్,బ్రహ్మయ్య,తదితరులు పాల్గొన్నారు.

## లలితా పరమేశ్వరి దేవాలయం నూతన చైర్మన్‌గా దాసరి లింగేశ్వర రావు



**మల్కాజిగిరి అక్టోబరు18,ప్రభాతవార్త :** మల్కాజిగి డివిజన్ పరిధిలోని ఆనంద్ బాగ్ లలిత పరమేశ్వరి దేవాలయం నూతన కమిటీ ప్రమాణ స్వీకారం మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంత రావు ఆదేశాల మేరకు ఇన్స్‌పెక్టర్ మోహన్ రెడ్డి ఆలయ చైర్మన్‌గా దాసరి లింగేశ్వర రావు కమిటీ సభ్యులుగా శారద, శ్యామల సాయినాథ్,వలపు ఏడుకొండలు ,ములుపు రాజేష్,రాగం రాజు యాదవ్‌ల చేత ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ది బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్,జిఎన్ వి సతీష్ కుమార్,జిడి సంపత్ గౌడ్,బి.కే శ్రీనివాస్,కొండ గౌడ్,సంతోష్ రాందాస్,నరేందర్ గౌడ్,మహేందర్ గౌడ్,సానాది శంకర్,వినయ్ గౌడ్,వినోద్ యాదవ్,వైనాల ప్రవీణ్,ఫరీద్ ,కన్నెమల్ల నాగరాజు, సురేష్,సింగ్,చారి,బాలరాజు యాదవ్,కన్నా ,సందీప్ గౌడ్,రఘు యాదవ్,తదితరులు పాల్గొన్నారు.

## పెన్షనర్ల సమస్యలను పరిష్కరించాలి

### -అధ్యక్షుడు మారం భరత్ రెడ్డి

**మలక్‌పేట్ అక్టోబరు18,ప్రభాతవార్త :**
ప్రభుత్వ పెన్షనర్ల న్యాయమైన,సమంజసమైన సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని తెలంగాణ ప్రభుత్వం పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు మారం భరత్ రెడ్డి పేర్కొన్నారు.మలక్‌పేట సలీంనగర్‌లోని అసోసియేషన్ కార్యాలయంలో అసోసియేషన్ అధ్యక్షుడు మారం భరత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యవర్గ సమావేశంలో చేపట్టిన పలు తీర్మానాలను రాష్ట్ర ముఖ్యమంత్రి,ఆర్థిక మంత్రి స్పందించి పరిష్కరించాలని పేర్కొన్నారు.కమ్యూటేషన్ రికవరీ నిలుపుదల ఉత్తర్వులను వెంటనే అందరికీ వర్తించే విధంగా విడుదల చేయాలని పేర్కొన్నారు.ఇహెచ్‌ఎస్ ఆరోగ్య పథకాన్ని రెగ్యులర్ ఉద్యోగులతో పాటు ప్రభుత్వ పెన్షనర్లకు కూడా వర్తింపజేస్తూ వెంటనే ఉత్తర్వులు జారీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో పలువురు పెన్షనర్లు,పాల్గొన్నారు.

## మహిళ అభ్యున్నతి కృషి : ఎమ్మెల్యే బలాల




మహిళలకు సర్టిఫికెట్లను అందజేస్తున్న ఎమ్మెల్యే బాలల చిత్రంలో కార్పొరేటర్ సలాం సాహిద్

**మలక్‌పేట అక్టోబరు18,ప్రభాతవార్త :** మహిళల అభ్యున్నతి కోసం కృషి చేస్తామని మలక్‌పేట్ నియోజకవర్గం ఎమ్మెల్యే అహ్మద్ బలాల పేర్కొన్నారు.చంచల్ గూడలోని డబుల్ బెడ్ రూమ్ గృహ సముదాయంలో నూతనంగా ఏర్పాటు చేసిన అంగన్‌వాడీ కేంద్రాన్ని చావుని డివిజన్ కార్పొరేటర్ సలాం షాహిద్‌తో కలిసి ఎమ్మెల్యే బలాల ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ముసి నిర్వాసిత కుటుంబాల పిల్లల విద్యాభ్యాసం కోసం ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని అన్నారు.మహిళలు డ్వాక్రా పొదుపు పథకాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ఎదగాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో యూసిడి అధికారి,యుగంధర్ రెడ్డి,పలువురు పాల్గొన్నారు.

## బిజెపి సభ్యత్వ నమోదుకు విశేష స్పందన

### -కార్పొరేటర్ శ్వేత మధుకర్‌రెడ్డి



కరపత్రాలు పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ శ్వేత మధుకర్‌రెడ్డి

**సైదాబాద్, అక్టోబరు 18 ప్రభాతవార్త:** బిజెపి సభ్యత్వ నమోదుకు విశేష స్పందన లభిస్తుందని ఐఎస్ సదన్ డివిజన్ కార్పొరేటర్ జంగం శ్వేత మధుకర్‌రెడ్డి అన్నారు. డివిజన్ పరిధిలోని వినయ్‌నగర్‌లో నిర్వహించిన బిజెపి సభ్యత్వ నమోదుకు రాష్ట్ర కార్యదర్శి ఉమారాణితో కలిసి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రజలు స్వచ్ఛందంగా బిజెపి సభ్యత్వాన్ని తీసుకుంటున్నారని, ముఖ్యంగా యువత నుంచి విశేష స్పందన లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో హైద్రాబాద్ పార్లమెంటు ఇంచార్జి ఇంద్రసేనారెడ్డి, కో కన్వీనర్ కె.మహేష్, జిల్లా ఉపాధ్యక్షుడు జంగం మధుకర్‌రెడ్డి, ఐఎస్ సదన్ డివిజన్ అధ్యక్షుడు గిరిధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## యోగ శిక్షణా తరగతుల్లో అందరూ పాల్గొనాలి:ఇస్మాయిల్ గురూజీ

**ఎల్.బి.నగర్, అక్టోబర్ 18 ప్రభాతవార్త:** సంపూర్ణ ఆరోగ్యానికి మన భారతీయ ఋషులు అందించినటువంటి 10 రోజుల యోగ శిక్షణ సరూర్నగర్ హుడా కాంప్లెక్స్‌లోని లోటస్‌ల్యాప్ పబ్లిక్ స్కూల్‌లో శ్రీషిరిడిసాయి అష్టాంగ యోగ శిక్షణా తరగతులు 20వ తారీకు నుండి ప్రారంభమవుతున్నాయని ప్రముఖ యోగ గురువు ఇస్మాయిల్ గురూజీ తెలిపారు. ప్రతిరోజు ఉదయం 5 గంటలకు, సాయంత్రం 6 గంటలకు నిర్వహించడం జరుగుతుందన్నారు. రకరకాల అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న మానవాళికి యోగా ఒక గొప్ప వరమని, కరోనా వచ్చిన తర్వాత అందరి శరీరాలు శారీరకంగా బలహీనమైపోయాయి దేనితో రకరకాల జబ్బులు వెంటాడుతున్నాయని, ఎన్ని రకాల వైద్య విధానాలు ఉపయోగించిన కష్టంగానే మారిందని, యోగ సాధనతో మన ఆరోగ్యాన్ని మనం కాపాడుకోవచ్చని శ్రీగురునిలయం ఆధ్వర్యంలో ఈ యోగశిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతున్నదని, మీయోగ శిక్షణలో వ్యాయామాలు ప్రాణాయామాలు, ఆసనాలు, సూర్య నమస్కారాలు, ధ్యానం నేర్పిస్తామన్నారు.సంపూర్ణ ఆరోగ్యానికి 15 రకాల పచ్చ కూరగాయలతో అమృతహారం అందిస్తూ నేచర్ క్యూర్ విధానంలో యోగవిద్య నేర్పించడం జరుగుతున్నదన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## పారిశుధ్య కార్మికులను ఆదుకోవడం అభినందనీయం : ఎమ్మెల్యే బండారి

**కుషాయిగూడ, అక్టోబర్ 18 ప్రభాతవార్త:**
పారిశుద్ధ కార్మికులను ఆదుకోవడంతోపాటు విద్యార్థులకు డిక్షనరీలు పంపిణీ మూలంగా ఎంతో ఉపయోగపడుతుందని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్ర యువజన విభాగం రాష్ట్ర నాయకులు నంది అవార్డు గ్రహీత రేగళ్ళ సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో కాప్రా డివిజన్ శ్రీరాంనగర్ కాలనీలో వారి నివాసం వద్ద పారిశుద్ధ కార్మికులకు బట్టలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు అదేవిధంగా జిల్లా పరిషత్ హై స్కూల్ లో విద్యార్థులకు డిక్షనరీలు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, పార్లమెంటు ఇన్చార్జి రాగిడి లక్ష్మారెడ్డి, తొలి మేయర్ బొంతు రామ్మోహన్, కాంగ్రెస్ పార్టీ ఉప్పల్ ఇన్చార్జి మందమల పరమేశ్వర్ రెడ్డి, కార్పొరేటర్లు స్వర్ణరాజ్ శివమణి, బొంతు శ్రీదేవి యాదవ్, జిర్రిపోతుల ప్రభుదాస్, పన్నాల దేవేందర్ రెడ్డి, గీత ప్రవీణ్ ముదిరాజ్, మాజీ కార్పొరేటర్లు పజ్జూరి పావని రెడ్డి, జి శ్రీనివాస్ రెడ్డి,గొల్లూరి అంజయ్య, వివిధ పార్టీ సీనియర్ నాయకులు మరి మోహన్ రెడ్డి, సాయి జన్ శేఖర్, మహేష్ గౌడ్,ప్రసాద్, కాసం మైపాల్ రెడ్డి, షేర్ మణమ్మ, బదురుద్దీన్, రమేష్ యాదవ్, పత్తి కుమార్, బోదాసు లక్ష్మీనారాయణ,నవీన్ గౌడ్, ఆంజనేయులు, విటల్ నాయక్, నాగిళ్ల బాల్రెడ్డి, నాగ శేషు, రహీం, మంజుల సీతారాం రెడ్డి, కొప్పుల కుమారు, ఇందిరా గౌడ్ , భానుమతి,సతీష్ బాబు,గగన్ కుమార్, మహేష్, సుహాన్ సింగ్, సుడుగు మహేందర్ రెడ్డి, ఇంద్రయ్య, తోటకూర శ్రీకాంత్, ప్రవీణ్, కుమార్ యాదవ్, బాల్ నరసింహ, పచ్చ పాండు, దూడల సామమూర్తి గౌడ్, మల్లారెడ్డి, బాబురావు, పూర్ణ యాదవ్, యాకన్న, గడ్డం శీను, గిల్బర్, బైరి భాస్కర్ గౌడ్, పవన్, మరాఠీ రవీందర్, నాగేశ్వర్ రెడ్డి, శివకుమార్, నవీన్, బంటి ,శ్రీకాంత్ గౌడ్, సోమనాథ్, నంబూరి నాగేంద్రరావు, సత్తిరెడ్డి, హరినాథ్ రెడ్డి, శేఖర చారి, కనక ప్రసాద్,సింగం రాజు,రాజు వంశరాజ్, సురేష్ నాయక్, గుడ్డి శ్రీకాంత్, ధర్మేష్, శ్రీనివాసరావు, అశోక్ రావు, చందర్ రావు వివిధ కాలనీ సంఘాల అధ్యక్షులు కార్యదర్శులు పత్రికా సోదరులు తదితరులు పాల్గొన్నారు



సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో కార్మికులకు చీరలు పంపిణీ చేస్తున్న

## రైతులకు అండగా ఉంటాం : చైర్మన్ చిలుక

**ఎల్.బి.నగర్, అక్టోబర్ 18 ప్రభాతవార్త:**
ఎన్టీఆర్‌నగర్ కూరగాయల మార్కెట్‌కి వచ్చే ప్రతి రైతుకు అండగా ఉంటామని, వినియోగదారులకు న్యాయం చేయడంతో పాటు దళారీ వ్యవస్థ ను అరికడతామని గడ్డిఅన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్‌రెడ్డి పేర్కొన్నారు. ఎల్బీనగర్‌లోని ఎన్టీఆర్‌నగర్ కూరగాయల మార్కెట్‌ను నూతన చైర్మన్ మధుసూదన్‌రెడ్డితో పాటు పాలకవర్గం సభ్యులు మార్కెట్ లో పర్యటించి రైతులు, వర్తకులు, హోల్‌సేల్ వ్యాపారులు, వినియోగదారులను కలిసి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రైతులు, వ్యాపారులు, హమలీలు, మార్కెట్ ఉద్యోగులు కలిసి పాలకవర్గాన్ని సన్మానించారు. అదేవిధంగా మార్కెట్ ఉద్యోగుల సెంట్రల్ ఫోరం అధ్యక్షులు చిలుక నరసింహారెడ్డి యూనియన్ భవనంలో సమావేశం ఏర్పాటు చేసి పాలకవర్గాన్ని ప్రత్యేకంగా సన్మానించారు. ఈ సందర్భంగా నూతన చైర్మన్ చిలుక మధుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ రైతుల శ్రేయస్సు మాకు ముఖ్య ఉద్దేశమని వారికి గిట్టుబాటు ధర ఇచ్చేలా చూస్తామని, రైతులకు అవసరమైన సౌకర్యాలు కల్పిస్తామని, వినియోగదారులకు ధరలు అందుబాటులో ఉండేలా చూస్తామన్నారు. మార్కెట్‌ను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకుకోవాలని, దళారీ వ్యవస్థను అరికట్టేలా చూడాలని, వచ్చిన రైతులకు న్యాయం చేయాలని అధికారులను ఆదేశించారు. ఎన్టీఆర్‌నగర్ కూరగాయల మార్కెట్ సమస్యల పరిష్కారానికి రైతులు, వర్తకులు, వినియోగదారులు, అధికారులతో సమన్వయం చేసుకుని సమస్యలు పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గడ్డిఅన్నారం వ్యవసాయ పండ్ల మార్కెట్ వైస్‌చైర్మన్ సిహెచ్. బాస్కరచారి,డైరక్టర్లు జైపాల్‌రెడ్డి, బండి మధుసూదన్‌రావు, మచ్చేందర్‌రెడ్డి, రఘుపతిరెడ్డి, నరసింహ, గణేష్‌నాయక్, నవరాజ్, గోవర్ధన్‌రెడ్డి, అంజయ్య, వెంకట్‌గుప్తా, మార్కెట్ ఉన్నతశ్రేణి కార్యదర్శి శ్రీనివాస, మార్కెట్ కార్యదర్శి ఎండీ.వహీద్ అధికారులు పాల్గొన్నారు.



చైర్మన్ మధుసూదన్‌రెడ్డిని సన్మానిస్తున్న దృశ్యం

## ఆటో కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్

**ఎల్.బి.నగర్, అక్టోబర్ 18 ప్రభాతవార్త:**
ఏఐటీయూసీ సరూర్‌నగర్ మండల సమితి ఆధ్వర్యంలో ఎల్‌బినగర్ రింగ్‌రోడ్ చౌరస్తాలో ఆటో కార్మికుల స్టాండ్ వద్ద శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఏఐటీయూసీ మండల అధ్యక్షులు బోయపల్లి రాములుగౌడ్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి రంగారెడ్డి జిల్లా ప్రధానకార్యదర్శి పానుగంటి పర్వతాలు హాజరై జిల్లా వ్యాప్తంగా కార్మికుల సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆటోకార్మికుల జీవితాలు చాలా దుర్భల పరిస్థితిలో ఉన్నాయని, ప్రైవేట్ వెహికల్స్, టూవీలర్, ఓలా, ఉబర్ నడుపుతూ ఆటో కార్మికుల పొట్టకొట్టే విధంగా ఉందన్నారు. ఆటో కార్మికులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని వారికి డబల్‌బెడ్ రూమ్ ఇండ్లను కేటాయించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి రంగారెడ్డి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సామిడి శేఖర్‌రెడ్డి, వెంకన్న, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బాతరాజు నరసింహ, మండల కార్యదర్శి ఎం.మదిలేటి, సక్రునాయక్, కృష్ణమూర్తి, రాజు, బాలశేఖర్, వెంకటేష్, శివ తదితరులు పాల్గొన్నారు.



-కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు

## ఎంబీబీఎస్ విద్యార్థుల చదువుకు బాసటగా ఎమ్మెల్యే బీఎల్ఆర్

### -మాజీ మంత్రి హరీష్ రావు చేతుల మీదుగా చెక్కులు అందజేత



**నాచారం, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త:**
ఎంబీబీఎస్ విద్యార్థుల చదువుకు బాసటగా ఉప్పల్ ఎమ్మెల్యే బీఎల్ఆర్ నిలిచారు. నిరుపేదలైన ఎంబీబీఎస్ సీటు సాధించిన ఇద్దరికి మాజీ మంత్రి హరీష్ రావు చేతుల మీదుగా చెక్కులు అందజేయించారు. మల్లాపూర్ డివిజన్ పరిధిలోని ఎస్వీనగర్ కాలనీకి చెందిన శీతల విజయ కుమార్ కుమార్తె అఖిల ప్రతిమ మెడికల్ కాలేజ్ వరంగల్‌లో ఎంబీబీఎస్ సీటు సాధించింది. అదేవిదంగా ఇదే డివిజన్‌కు చెందిన శ్రీనివాస్ కుమారుడు జీవన్ కుమార్ సైతం ప్రభుత్వ మెడికల్ కాలేజ్‌లో ఎంబీబీఎస్ సీటు సాధించాడు. వీరిద్దరికి బీఎల్ఆర్ ట్రస్ట్‌ద్వారం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఒక్కొక్కరికి రూ. 29,000వేలను మాజీ మంత్రి హరీష్ చేతుల మీదుగా చెక్కులను ఎమ్మెల్యే అందజేయించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి, స్థానిక కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి, వాసు, దయాకర్ రెడ్డి, నెమలి రవి, నరేష్, శ్రీశైలం యాదవ్, దీపక్ పాల్గొన్నారు.

## విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలి

### - అధ్యక్షుడు మహేష్ కుమార్

**మలక్‌పేట అక్టోబరు18,ప్రభాతవార్త :**
విద్యార్థుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ సోషలిస్ట్ స్టూడెంట్ అసోసియేషన్ అధ్యక్షుడు కూరెళ్ల మహేష్ పేర్కొన్నారు.దిల్‌షుక్ నగర్‌లో పెద్ద ఎత్తున విద్యార్థులతో కలిసి మహా ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...గత నాలుగు సంవత్సరాల నుంచి పెండింగ్‌లో ఉన్న ఫీజు బాకాయిలను వెంటనే విడుదల చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అదేవిధంగా గత మూడు ,నాలుగు సంవత్సరాల నుంచి పెండింగ్‌లో ఉన్న మెస్ చార్జీలను విడుదల చేయకపోవడంతో పాటు నూతనంగా మెస్ చార్జీలు పెంచకపోవడంతో విద్యార్థులు పలు ఇబ్బందులకు గురవుతున్నారని వెంటనే విద్యార్థుల సమస్యలను పరిష్కరించడం కోసం అఖిల పక్ష సమవేశాన్ని నిర్వహించి సిఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం యావత్ ఎస్సీ,ఎస్టీ, బిసి విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని కోరారు.విద్యార్థుల సమస్యలు పరిష్కరించపోతే పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో టిఎస్ఎస్ఎ మహిళ అధ్యక్షురాలు ఎలిజ బెత్,కోఆర్డినేటర్ ప్రభాకర్ రెడ్డి,గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శి యోగేష్ కుమార్ ,శివ,పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.



విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహిస్తున్న కూరెళ్ల మహేష్ కుమార్,తదితరులు

## సికింద్రాబాద్ నియోజకవర్గం అభివృద్ధి కోసం రూ. 10 కోట్లు మంజూరు : కాంగ్రెస్ నాయకులు

**తార్నాక, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త:**
సికింద్రాబాద్ నియోజక వర్గం అభివృద్ధి కోసం సీఎం రేవంత్ రెడ్డి రూ. 10 కోట్లు మంజూరు చేశారని నియోజక వర్గం ఇంచార్జి, కంటెస్టడ్ ఎమ్మెల్యే ఆదం సంతోష్ కుమార్ వెల్లడించారు. అందులోభాగంగా ఆదం సంతోష్ కుమార్ తార్నాక డివిజన్ కోసం రూ. కోటి రూపాయలను మంజూరు చేసినట్లు కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. మంజూరైన నిధులతో శుక్రవారం లాలాపేట్ కమాన్ నుంచి సీసీ రోడ్డు పనులను డివిజన్ అధ్యక్షులు బ్రహ్మజీతో పాటు కాంగ్రెస్ శ్రేణులు కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా బ్రహ్మజీ మాట్లాడుతూ నియోజక వర్గం అభివృద్ధి కోసం ఇంచార్జ్ ఆదం సంతోష్ కుమార్ పలు కార్యక్రమాలను చేపట్టారని గుర్తు చేశారు. నియోజక వర్గం సమస్యల పరిష్కారం కోసం కలెక్టర్‌ను, జీహెచ్ఎంసీ అధికారులను ఆయన కలిశారని అభివృద్ధి కోసం ఆదం చురుగ్గా పనిచేస్తున్నారని బ్రహ్మజీ పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో నాయకులు బాబా అశోక్, కిషోర్ యాదవ్, శైలెందర్, శేఖర్, హనుమంతు, శశాంక్, సిద్దులు, మహేష్, కిరణ్, సునిత, కైసర్‌తో పాటు స్థానిక బస్తీ వాసులు పాల్గొన్నారు.



లాలాపేట్‌లో అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న కాంగ్రెస్ శ్రేణులు

## ఉస్మానియా యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్‌గా ప్రొ.ఎం.కుమార్

**తార్నాక, అక్టోబర్ 18 ప్రభాతవార్త:**
ఒ.యూ సివిల్ ఇంజనీరింగ్‌లో కళాశాలో సీనియర్ ప్రొఫెసర్‌గా భాధ్యతలను స్వీకరిస్తున్న కుమార్ మొగులారం ఉస్మానియా యూనివర్సిటీ వైస్ చాన్సలర్‌గా నియమితులయ్యారు. ఆయన ఒ.యూలో పలు పదవులను సమర్థవంతంగా నిర్వహించి మంచి పేరు తెచ్చుకున్నారు. ప్రొ.ఎం. కుమార్ సివిల్ ఇంజనీరింగ్ డిపార్ట్‌మెంట్ హెడ్, బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్మన్, అడిషనల్ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్,మోడల్ ఆఫీసర్‌గా, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డైరెక్టర్‌గా, ఇంజనీరింగ్ కళాశాల వైస్ ప్రిన్సిపల్, టీఎస్ పీజీఈసెట్ కన్వీనర్, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్, ఫ్యాకల్టీ ఆఫ్ ఇంజనీరింగ్ డీన్ వంటి కీలక పదవుల్లో భాధ్యతలను చేపట్టారు. ప్రొ. కుమార్ మొగ్లారం రీజనల్ సెంటర్ ఫర్ అర్బన్ అండ్ ఎన్విరాన్‌మెంటల్ స్టడీస్ (ఆర్‌క్యూస్) డైరెక్టర్‌గా పనిచేస్తున్నారు. ఒ.యూ నుంచి ఇంజనీరింగ్‌లో డిగ్రీ, జేఎన్టీయూ నుంచీ పీజీ పూర్తి చేసిన ఆయన బాంబే ఐఐటీలో పీహెచ్‌డీ పూర్తి చేశారు. ఒ.యూలో 1997లో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా చేరిన ఆయన 2010లో ప్రొఫెసర్‌గా పదోన్నతి పొందారు.



ప్రొ.కుమార్ మొగ్లారం

## టికెఆర్ కాలేజీ అసోసియేట్ ప్రొఫెసర్ అశ్వినీకుమార్‌కు పిహెచ్‌డి పురస్కారం

**సరూర్‌నగర్, అక్టోబర్ 18 ప్రభాతవార్త:**
హైదరాబాద్‌లోని ప్రముఖ ఇంజనీరింగ్ కాలేజీల్లో ఒకటైన మీర్‌పేట్ టికెఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో అసోసియేట్ ప్రొఫెసర్‌గా పని చేస్తున్న యు.అశ్వనీకుమార్‌కు పిహెచ్‌డి పట్టా లభించింది. గుంటూర్‌లోని ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో పార్ట్‌టైం రీసెర్చ్ స్కాలర్‌గా పని చేస్తున్న ఆయనకు కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ విభాగంలో పిహెచ్‌డి పురస్కారం దక్కింది. ప్రొఫెసర్ డాక్టర్ బండ్ల శ్రీనివాసరావు పర్యవేక్షణల సిఎస్ఇలో ఆయన చేసిన పరిశోధనలకు సంబంధించినవి యూనివర్సిటీకి సమర్పించారు. ఈ నేపథ్యంలో ఆయనకు పిహెచ్‌డి పట్టా లభించింది. అయితే టికెఆర్ కాలేజీలో అసోసియేట్ ప్రొఫెసర్‌గా పని చేస్తున్న అశ్వినీకుమార్‌కు పిహెచ్‌డి పట్టా దక్కడం పట్ల కాలేజీ యాజమాన్యం, హెచ్‌ఓడిలు, ప్రిన్సిపాళ్లు, లెక్చరర్లు హర్షం వ్యక్తం చేసి అభినందించారు.

## తెలంగాణ ఉద్యమకారుల కోకన్వీనర్‌గా దాచారం శ్రీనివాస్

**కుషాయిగూడ, అక్టోబర్ 17 ప్రభాతవార్త:**
తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమానికి రాజీలేని కృషి చేస్తానని తెలంగాణ ఉద్యమకారుల ఫోర్ మెన్ మీడియా విభాగం రాష్ట్ర కోకన్వీనర్ దాచారం శ్రీనివాస్ పేర్కొన్నారు. దాచారం శ్రీనివాస్‌ను రాష్ట్ర కోకన్వీనర్ గా నియమిస్తూ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ చీమ శ్రీనివాస్ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారులకు న్యాయం జరిగేలా ప్రభుత్వాలు కృషి చేయాలి అన్నారు. తనకు కట్టబెట్టిన పదవికి సముచిత న్యాయం చేస్తానని ఆయన పేర్కొన్నారు.

## వైన్స్‌లో మద్యం సేవిస్తూ వ్యక్తి మృతి

**సరూర్‌నగర్, అక్టోబర్ 18 ప్రభాతవార్త:**
మద్యం సేవించడానికి వైన్స్‌కు వచ్చిన ఓ వ్యక్తి మృతి చెందాడు. ఈ సంఘటన మీర్‌పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం అల్మాస్‌గూడ వినాయక హిల్స్‌కు చెందిన కేశవరావు (60) అనే వ్యక్తి శుక్రవారం సాయంత్రం 4 గంటల సమయంలో మీర్‌పేట్ టీచర్స్ కాలనీలోనున్న విజయ దుర్గ వైన్స్‌కు వచ్చాడు. అయితే అక్కడ మద్యం సేవిస్తూనే అతను హఠాత్తుగా అక్కడే మృతి చెందాడు. దీంతో మృతదేహాన్ని వైన్స్‌కు రోడ్డు పక్కన తీసుకొచ్చి పెట్టారు. ఈ నేపథ్యంలో కొందరు 100కు డయల్ చేయగా సమాచారం అందుకున్న మీర్‌పేట్ పోలీసులు సంఘటనా ప్రాంతానికి చేరుకొని శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురీకి తరలించారు. ఈ మేరకు మృతుని కుమారుడు ప్రశాంత్ ఫిర్యాదు మేరకు ఇన్స్‌పెక్టర్ కీసర నాగరాజు ఆధ్వర్యంలో ఎస్ఐ జి.శ్రీనివాస్‌రెడ్డి కేసును నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.